“ఎవరైనా ఒక ముస్లిం యొక్క సంపదను లేదా ఆస్తిని మోసపూరితంగా ఆక్రమించుకునే ఉద్దేశ్యముతో (అబద్ధపు) ప్రమాణం చేస్తాడో, (తీర్పు దినమున) అతనిపై అల్లాహ్ ఆగ్రహంతో ఉన్న స్థితిలో అతడు అల్లాహ్’ను కలుస్తాడు

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “ఎవరైనా ఒక ముస్లిం యొక్క సంపదను లేదా ఆస్తిని మోసపూరితంగా ఆక్రమించుకునే ఉద్దేశ్యముతో (అబద్ధపు) ప్రమాణం చేస్తాడో, (తీర్పు దినమున) అతనిపై అల్లాహ్ ఆగ్రహంతో ఉన్న స్థితిలో అతడు అల్లాహ్’ను కలుస్తాడు.” అబ్దుల్లాహ్ ఇబ్నె మస్’ఊద్ రదిఅల్లాహు అన్హు ఇంకా ఇలా అన్నారు: “అల్-అష్’అథ్ ఇలా అన్నాడు: “అల్లాహ్ సాక్షిగా, ఇది నా గురించే. నాకు ఒక యూదుడితో ఉమ్మడి భూమి ఉంది, ఆ యూదుడు తరువాత నా యాజమాన్యాన్ని నిరాకరించాడు; అప్పుడు నేను రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కు అతనిమీద ఫిర్యాదు చేసినాను. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) “నీదగ్గర అందుకు రుజువులు ఏవైనా ఉన్నాయా?” అని అడిగారు. నేను “లేవు” అన్నాను. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వస యూదునితో “నీవు ప్రమాణం చేయి” అన్నారు. అందుకు నేను: “ఓ రసూలుల్లాహ్! అతడు ప్రమాణం చేసి నా సంపదను కబ్జా చేసుకుంటాడు (అధీన పరుచుకుంటాడు) అన్నాను. అపుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్
ఈ ఆయతును అవతరింపజేసినాడు: {ఇన్నల్లజీన యష్తరూన బి అహ్’దిల్లాహి, వ ఐమానిహిం థమనన్ ఖలీలా.... } ఆయతు చివరి వరకు; [నిశ్చయంగా, ఎవరైతే తాము అల్లాహ్ తో చేసిన ఒప్పందాన్ని మరియు తమ ప్రమాణాలను స్వల్పలాభాలకు అమ్ముకుంటారో…..] (సూరహ్ ఆలి ఇమ్రాన్ 3:77) [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో మరొకరి ఆస్తిని అన్యాయంగా పొందడానికి తను చేస్తున్న ప్రమాణంలో తాను అబద్ధం చెబుతున్నాడని తెలిసి కూడా అల్లాహ్ పై ప్రమాణం చేయవద్దని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) హెచ్చరించారు. అలాంటి వ్యక్తి తీర్పుదినము నాడు అల్లాహ్ అతనిపై ఆగ్రహంగా ఉన్నస్థితిలో ఆయనను కలుస్తాడు. అల్-అష'త్ ఇబ్న్ కైస్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేసినారు: తనకు (అంటే అల్-అష'త్ కు) మరియు ఒక యూదు వ్యక్తి మధ్య ఒక భూమి యొక్క యాజమాన్యం విషయంలో తగాదా తలెత్తినపుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ మాటలు పలికినారు. వారిద్దరూ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు మధ్యవర్తిత్వం కొరకు వచ్చినారు. అపుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్-అష్' అస్ రదిఅల్లాహు అన్హు తో ఇలా అన్నారు: “నీ వాదనకు మద్దతుగా, భూమి యొక్క యాజమాన్యం నీదే అనడానికి నీవు ఆధారాలు అందించాలి. నీవు అలా చేయలేక పోతే, నీవు ఏ వ్యక్తి పైనైతే నింద మోపుతున్నావో ఆ వ్యక్తి చేత భూమి తనదే అని ప్రమాణం చేయించడం తప్ప మరో మార్గం లేదు”. దానికి అల్ అష్’అస్ రదిఅల్లాహు అన్హు ఇలా అన్నారు: “ఓ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! అప్పుడు ఆ యూదుడు ఎటువంటి సంకోచం లేకుండా ప్రమాణం చేసి నా సంపదను స్వాధీనం చేసుకుంటాడు.” అప్పుడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దీనిని నిర్ధారిస్తూ ఖుర్’ఆన్ లో ఈ ఆయతును అవతరింపజేసినాడు. అల్లాహ్ ఇలా అన్నాడు: “నిశ్చయంగా, ఎవరైతే తాము అల్లాహ్ తో చేసిన ఒప్పందాన్ని మరియు తమ

[illegible]

https://www.sunnah.global/hadeeth/te/show/2980